క్లుప్తంగా

ఎస్సై సుధాకర్‌కు ప్రశంస



నిజాంసాగర్(జుక్కల్): జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో సోమవారం ఎస్పీ సింధు శర్మ చేతుల మీదుగా స్థానిక ఎస్సై సుధాకర్ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాల నివారణతో పాటు దొంగలను పట్టుకొని రిమాండ్ చేయడంలో ఎస్సైతో పాటు కానిస్టేబుళ్ల కీలకపాత్ర పోషించడంతో ఎస్పీ వారిని అభినందించారు. ఎస్పీ సింధుశర్మ చేతుల మీదుగా ఎస్సై సుధాకర్‌తో పాటు కానిస్టేబుళ్లు శ్యామ్, వస్సీ ప్రశంసా పత్రాలను అందుకున్నారు.

'డబుల్' పనుల పరిశీలన



ఎల్లారెడ్డి: ఎల్లారెడ్డి శివారులో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులను ఆర్డీవో ప్రభాకర్ మంగళవారం పరిశీలించారు. డబుల్ బెడ్ రూంలకు సంబంధించిన పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు, సీసీ రోడ్డు, డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలన్నారు. తహసీల్దార్ మహేందర్ కుమార్ తదితరులున్నారు.

మధ్యాహ్న భోజన పోటీలో విజేతకు సన్మానం



భిక్కనూరు: జిల్లా స్థాయిలో కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహించిన మధ్యాహ్న భోజనం తయారీ పోటీల్లో భిక్కనూరు బాలుర ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకుడు కె. వెంకటేశం ద్వితీయ స్థానం పొందాడు. మంగళవారం వెంకటేశంను ఎంఈవో రాజగంగారెడ్డి శాలువాతో సన్మానించి సత్కరించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించి వెంకటేశం శభాష్ అనిపించుకున్నాడని కొనియాడారు. ఉపాధ్యాయులు భూర్ల రమేష్, రమణ, శ్రీధర్, రవికిరణ్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థులకు చిరుకానుక



బాన్సువాడ రూరల్: హన్మాజీపేట్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విధులు నిర్వహించి పలు పాఠశాలలకు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు షాహెద్, రాజేశ్వరి, రాధ, జీవన్, నీరజలు తమ పూర్వ పాఠశాల విద్యార్థులకు పలకలు, పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ముజమ్మిల్, ప్రవీణ్, దశరథ్, అర్చన, మోహన్, సంజీవ్, నరేందర్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

వీధుల్లో పేరుకుపోయిన చెత్త



భిక్కనూరు: పెద్దమల్లారెడ్డిలో మూడు రోజులుగా చెత్త ట్రాక్టర్ రాకపోవడంతో గ్రామంలో చెత్త పేరుకుపోయింది. చెత్త ట్రాక్టర్ ఇళ్ల ముందరకు రాకపోవడంతో ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను తీసుకొచ్చి వీధుల్లో పారబోశారు. దీంతో వీధుల్లో చెత్త ఎక్కడ పడితే అక్కడ దర్శనమిచ్చింది. వెంటనే చెత్తను తొలగించి ప్రతిరోజూ చెత్త ట్రాక్టర్ ఇళ్ల వద్దకు వచ్చేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

'ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్నాం'



మద్నూర్(జుక్కల్): పర్యావరణ పరిరక్షణకు అయ్యప్ప స్వాములు తమవంతు బాధ్యతగా ప్లాస్టిక్ విస్తరాకులు, గ్లాస్‌లు ఉపయోగించబోమని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని అయ్యప్ప సన్నిధానంలో మద్నూర్‌కు చెందిన యువకుడు హన్మంత్ మంగళవారం మద్నూర్ అయ్యప్ప సేవా సమితికి వంద స్టీల్ గ్లాసులు, వంద స్టీల్ ప్లేట్లు విరాళంగా అందించారు. ప్రకృతి, భావితరాల కోసం తమవంతుగా ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్నామని గురుస్వామి డిష్ రాజు అన్నారు. ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు హన్మండ్లు స్వామి, రాంపటేల్, స్వాములు పాల్గొన్నారు.



దుర్కిలో..పీఏసీఎస్ చైర్మన్ దివిటి శ్రీనివాస్



కంబపూర్‌లో.. ఉపాధ్యాయులు, విద్యార్థులు



బిచ్కుంద జీపీలో .. అధికారులు



కామారెడ్డిఅర్బన్: ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో..



జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రతిజ్ఞ చేస్తున్న పోలీసులు



కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో..

రాజ్యాంగం ఓ పవిత్ర గ్రంథం

భారత రాజ్యాంగ దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ఓ పవిత్ర గ్రంథమని, రాజ్యాంగం రూపకల్పన చేయడం వల్లనే ప్రజలలో సమానత్వం ఏర్పడిందని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ అంబేడ్కర్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. పలు పాఠశాలల్లో ఈ సందర్భంగా క్విట్ పోటీలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు.

– సాక్షి నెట్‌వర్క్



బాన్సువాడలో అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేస్తున్న మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్



మద్నూర్ గురుకుల పాఠశాలలో..



సౌత్‌క్యాంపస్‌లో .. అధ్యాపకులు, విద్యార్థులు



తాడ్వాయి జూనియర్ కళాశాలలో..



కామారెడ్డిటౌన్: కేక్ కట్ చేస్తున్న జిల్లా న్యాయమూర్తి వరప్రసాద్



మద్నూర్ తహసీల్ కార్యాలయంలో..



బీబీపేట: దళిత బహుజన ఫ్రంట్ ఆధ్వర్యంలో..



బోర్లంలో .. గ్రామస్తులు



ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేస్తున్న ప్రిన్సిపల్ గాంధీ

నమూనా ఎన్నికల నిర్వహణ



కామారెడ్డి రూరల్: భారత రాజ్యాంగ అవతరణ దినోత్సవ సందర్భంగా మంగళవారం గర్గుల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నమూనా ఎన్నికల నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. ఎల్లయ్య, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాపై రాజకీయ నేతలతో సమావేశం



సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): గ్రామ పంచాయతీల ఎన్నికలకు సంబంధించిన ఓటరు జాబితాపై నాగిరెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మండల ప్రత్యేకాధికారి ఎస్ఎన్ రత్నం, ఎంపీడీవో ప్రభాకరచారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో ఇదివరకు 25,196 మంది ఓటర్లుండేవారని, ప్రస్తుతం కొత్తగా 410 మంది ఓటర్లు నమోదు చేసుకున్నారన్నారు. మొత్తం 25,606 మంది ఓటర్లున్నారని, వారిలో 13,679 మంది మహిళలు, 11,927 మంది పురుషులు ఉన్నారని అధికారులు చెప్పారు. సమావేశంలో మండల పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ ప్రకాశ్, జూనియర్ అసిస్టెంట్ అరుణ్, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీకాంత్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సిద్దయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలి

నస్రుల్లాబాద్(బాన్సువాడ): మండల కేంద్రంలో గల గిరిజన గురుకుల బాలుర పాఠశాలను మంగళవారం డీఈవో రాజు పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న భోజనం పరిశీలించి నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందేలా చూడాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని అన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ మాధవరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఘనంగా ప్రజా పాలన వేడుకలు



గాంధారి పోలీస్‌స్టేషన్‌లో రూఫ్ టాప్ హార్వెస్టర్‌కు ముగ్గు పోస్తున్న మండల ప్రత్యేకాధికారి లక్ష్మీ ప్రసన్న



కోనాపూర్‌లో షెడ్ నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న డీఈవో రాజు



సుల్తాన్‌పేట్‌లో..

తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి కావస్తున్న నేపథ్యంలో జిల్లాలో ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నారు. మంగళవారం వేడుకల్లో భాగంగా గాంధారి పోలీస్‌స్టేషన్‌లో రూఫ్ టాప్ హార్వెస్టర్ కోసం ముగ్గు పోశారు.. అలాగే బాన్సువాడ మండలం కోనాపూర్‌లో, మద్నూర్ మండలం సుల్తాన్‌పేట్‌లో పశువుల పాక నిర్మాణానికి భూమి పూజ చేశారు.

– గాంధారి/బాన్సువాడరూరల్/మద్నూర్

సమాచారం..

రేపు మండల సమాఖ్య సమావేశం

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో ఈనెల 27న బుధవారం మండల సమాఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఐకేపీ ఏపీఎం మనోహర్ తెలిపారు. ఉదయం 10 గంటలకు మండల సమాఖ్య అధ్యక్షురాలు యశోదా బాయి అధ్యక్షతన ఈ సమావేశం ప్రారంభమవుతుందని తెలిపారు. అందరూ సకాలంలో హాజరు కావాలని కోరారు.

నేడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక

బాన్సువాడ: బాన్సువాడకు బుధవారం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ రానున్నట్లు మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్ తెలిపారు. ఈ నెల 29న నిర్వహించే దీక్షా దివాస్ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్లు పరిశీలించనున్నట్లు ఆయన చెప్పారు. త్వరలో బాన్సువాడకు మాజీ ఎమ్మెల్సీ కవిత కూడా రానున్నారని అన్నారు.

గుల్లతండాలో తాగునీటికి ఇబ్బందులు



తాగునీటి కోసం ప్రైవేట్ బోరు వద్ద బారులు తీరిన గిరిజనులు



మహారాష్ట్ర నుంచి ఆటోలో తీసుకువచ్చిన తాగునీరు

నిజాంసాగర్(జుక్కల్): శీతాకాలంలో తాగునీటికి ఇబ్బందులు ఏంటా అనుకుంటున్నారు కదూ.. అవును నిజమే.. వారం రోజుల నుంచి తాగు నీటి కోసం గుల్లతండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం జుక్కల్ మండలం గుల్లాతండాలో ప్రైవేట్ బోరు వద్ద తాగునీటి కోసం మహిళలు, గిరిజనులు బారులు తీరారు. గ్రామ పంచాయతీ బోరు మోటార్ చెడిపోయి రోజులు గడుస్తున్నా .. మరమ్మతులు చేపట్టకపోవడంతో తండా ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. కొంత మంది ఆటోలో మహారాష్ట్రలోని బీమ్రాతండా నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. అధికారులు ఇకనైనా స్పందించి గుల్లాతండాలో తాగునీటి ఇబ్బందులు తీర్చాలని స్థానికులు కోరుతున్నారు.

దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని వినతి



బాన్సువాడ: దివ్యాంగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయికి వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేదిక జిల్లా అధ్యక్షుడు గంగాధర్‌చారి మాట్లాడుతూ.. వికలాంగులకు సర్టిఫికెట్ల కోసం ప్రతీ నెల సదరం శిబిరం నిర్వహించాలని, పింఛన్ రూ.6 వేలు ఇవ్వాలని అన్నారు. కార్యదర్శి గంగాధర్, గంగారాం, తదితరులున్నారు.

పశువుల పాకల నిర్మాణానికి కొలతలు



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ఉపాధిహామీ పథకం కింద మాల్తుమ్మెద, జప్తిజాన్కంపల్లి, అక్కంపల్లి గ్రామాలలో పశువుల పాకల నిర్మాణం కోసం బుధవారం అధికారులు కొలతలు వేశారు. ఒక్కో పశువుల పాక అంచనా విలువ రూ.92 వేలు ఉందని అధికారులు తెలిపారు. ఎంపీడీవో ప్రభాకరచారి, ఏపీవో సాయిలు, ఏపీఎం జగదీశ్ కుమార్, టీఏ సంగీత, సీసీ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాల్‌రాజు, ఫీల్డ్‌అసిస్టెంట్‌లు సాయిలు, శ్రీనివాస్, రాములు ఉన్నారు.

ప్రజాపాలనతో అవినీతి అక్రమాలకు చెక్



పనులను ప్రారంభిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి తదితరులు

- గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి

భిక్కనూరు: సీఎం రేవంత్‌రెడ్డి 11 నెలల ప్రజాపాలనలో రాష్ట్రంలో అవినీతి అక్రమాలు, భూకబ్జాలకు చెక్‌పడిందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజాపాలన–ప్రజా విజయోత్సవాల కార్యక్రమంలో మన ఊరిలో పనుల జాతర కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈజీఎస్ ద్వారా అంతంపల్లి గ్రామంలో నిర్మించనున్న పౌల్ట్రీ షెడ్ నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఎంపీడీలో రాజకిరణ్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్ మాజీ ఎంపీపీ గాలిరెడ్డి, తహసీల్దార్ శివప్రసాద్, నేతలు పాల్గొన్నారు.

రైతునేస్తాన్ని సద్వినియోగం చేసుకోండి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): రైతువేదికలలో నిర్వహించే రైతు నేస్తం కార్యక్రమానికి రైతులందరూ హాజరై ఎలక్ట్రానిక్ వింగ్ నుంచి శాస్త్రవేత్తలు ఇచ్చే సలహాలు, సూచనలు పాటించాలని ఎల్లారెడ్డి ఏడీఏ రత్నం సూచించారు. గోపాల్‌పేట రైతువేదికలో ఎలక్ట్రానిక్ వింగ్ ద్వారా జరిగిన రైతునేస్తం కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. పంటలసాగులో రైతులు పాటించాల్సిన జాగ్రత్తల గురించి రైతునేస్తం ద్వారా శాస్త్రవేత్తలు క్షుణ్ణంగా వివరిస్తారని చెప్పారు. ఎల్లారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ నాగేశ్వర్, ఏవో సాయికిరణ్, ఏఈవోలు రవికుమార్, ప్రశాంత్, దివ్య పాల్గొన్నారు.

డెయిరీ కళాశాలలో జాతీయ పాల దినోత్సవం



కామారెడ్డి అర్బన్: జాతీయ పాల దినోత్సవం సందర్భంగా స్థానిక డెయిరీ టెక్నాలజీ కళాశాలలో మంగళవారం వర్గీస్ కురియన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశంలో అధిక పాల ఉత్పత్తికి కారకులైన శ్వేత విప్లవ పితామహుడు వర్గీస్ కురియన్ జయంతిని జాతీయ పాల దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయమని కళాశాల అసోసియేట్ డీన్ కేఎస్ ఉమాపతి అన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన కామారెడ్డి ఎంపీడీవో కె.నాగవర్ధన్ మాట్లాడుతూ.. వర్గీస్ కురియన్‌ను ఆదర్శంగా తీసుకొని డెయిరీ విద్యార్థులు ముందుకు సాగాలన్నారు. అధ్యాపకులు మాధవి, శైలజ, శ్రీనివాస్, సురేందర్, స్వాతి, శరత్‌కుమార్ పాల్గొన్నారు.

భారత రాజ్యాంగాన్ని అనుసరించి నడుచుకోవాలి

బాన్సువాడ: భారత రాజ్యాంగాన్ని అనుసరించి ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని బాన్సువాడ సివిల్ జడ్జి భార్గవి అన్నారు. మంగళవారం బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కిరణ్మయితో కలిసి విద్యార్థులకు రాజ్యాంగంపై అవగాహన కల్పించారు. భారత రాజ్యాంగాన్ని నిర్మించడంలో డాక్టర్ అంబేడ్కర్ కృషి మరువలేనిదని అన్నారు. ప్రతీ ఒక్కరు రాజ్యాంగంలో పొందపర్చిన అంశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. దేశ నిర్మాణంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. బార్ అసోసేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మూర్తి, న్యాయవాది దత్తాత్రేయ, నోడల్ అధికారి సలాం, గ్రూప్ ఆఫ్ హెల్పింగ్ ఫ్రెండ్స్ వ్యవస్థాపకులు నరేష్ రాథోడ్, అధ్యక్షుడు సునీల్ రాథోడ్, అధ్యాపకులు ఉన్నారు.

సంక్షిప్తం

ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేయాలి

కామారెడ్డి టౌన్: ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలని వామ పక్ష పార్టీల కార్మిక, రైతు సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై మండిపడ్డారు. నేతలు వెంకటి గౌడ్, ప్రకాష్, కొత్త నర్సింలు, జబ్బార్, రాజనర్సు, రోజా పాల్గొన్నారు.

గణిత ప్రతిభ పరీక్షలను విజయవంతం చేయండి

కామారెడ్డి టౌన్: రామానుజన్ జయంతిని పురస్కరించుకుని జిల్లాలో గణిత ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించే గణిత ప్రతిభ పరీక్షలను విజయవంతం చేయాలని గణిత ఫోరం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు శ్రీనివాస్ కోరారు. ప్రతిభ పరీక్షకు సంబంధించి డీఈవో రాజు నుంచి ఉత్తర్వులను అందుకున్నారు. ఈ నెల 29న మండల స్థాయి ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు వేణుగోపాల్, నరేందర్, గంగాకిషన్, భవాని పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై నిర్లక్ష్యంగా ఉండొద్దు

కామారెడ్డి రూరల్: కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం సైబర్ నేరాలపై షీటీంలు, కళాబృందం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ నేరాల కోసం 1930ను షీటీమ్స్ కోసం 8712686094, జిల్లా పోలీస్ 100 నంబర్లను వినియోగించుకోవాలని విద్యార్థులకు వివరించారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): ఆత్మకూర్‌లో మంగళవారం ఎల్లారెడ్డి ఏఎంసీ డైరెక్టర్ రవీందర్‌రెడ్డి, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సుభాన్‌రెడ్డి సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. సీసీ రోడ్డు కోసం రూ.4 లక్షల ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరైనట్లు వారు తెలిపారు. ఏఎంసీ మాజీ డైరెక్టర్ వసంత్ రెడ్డి, నాయకులు అబేద్‌పాష, తదితరులు పాల్గొన్నారు.

7వ వార్డులో బోరు మోటారు బిగింపు

ఎల్లారెడ్డిరూరల్: ఎల్లారెడ్డి పట్టణంలోని 7వ వార్డులో బోరుమోటారును మున్సిపల్ చైర్మెన్ పద్మ శ్రీకాంత్ మంగళవారం అందించారు. వార్డులో నీటి సమస్య ఉందని కాలనీవాసులు ఫిర్యాదు చేయడంతో బోరు మోటారును అందించి నీటి ఎద్దడిని తీర్చారు. కౌన్సిలర్ నీలకంఠం, కాంగ్రెస్ నాయకులు విద్యాసాగర్, పోచయ్య, తిరుపతి ఉన్నారు.

అందరికీ ఇంటి పన్నులు ఒకేలా ఉండాలి

బాన్సువాడ: బాన్సువాడ మున్సిపాలిటీలో మధ్య తరగతి కుటుంబాలకే పన్నులు పెంచి, మిగతా వారికి ఇప్పటి వరకు పన్నులు పెంచలేదని, అందరికి ఒకేలాగా పెంచాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బాన్సువాడలో బీజేపీ నాయకులు మాట్లాడారు. బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో భువన్ సర్వేలో పెంచిన పన్నుల వసూళ్లలో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. నాయకులు గుడుగుట్ల శ్రీనివాస్, పైడిమల్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

టీఎన్‌జీవోస్ అర్బన్ యూనిట్ కార్యవర్గం

కామారెడ్డి అర్బన్: తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం కామారెడ్డి అర్బన్ యూనిట్ ఎన్నికలు మంగళవారం జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి, కేంద్ర సంఘం కార్యదర్శి ఎం.నాగరాజు, ప్రతినిధి యు.సాయిలు పర్యవేక్షణలో జరిగాయి. అధ్యక్షుడిగా కే.శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శిగా బి.సృజన్, కోశాధికారిగా పి.పవన్‌కుమార్‌లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.